అధికారులకు వేయకపోవటమేమని చెప్పొంటే, అది అసలే ఫిర్తి;ఇచ్చేదు 'కట్టి' అని అంటుంది. దీనికంతకూ మేము తీరుమలేశా! ఏమిటీయువ్వారం? పౌరుల అక్కరలేదని అర్హత గల వారందరు స్థానికాధికారులేకదా! అన్నింటిని చూసుకుంటే పరిపాలనలని చిత్తరించారు కదా! ఎంతకాలం ఈ పౌరసమస్యను పరిష్కారానికి దూరంగా ఉంచేందుకు ఎవరు ఎవరితో సహకరిస్తున్నారు!

కావలి — కె. వి. రమణారెడ్డి ★

పంచాంగం

పెనుగాలివాన

అగస్టు 22 తేదీ మొదలు 29 తేదీలోగా పెనుగాలివాన హేతువకాగలదు.

అగస్టు తిథులు

22 శని సప్తమి ఉ. 10.27 గం. వ.
23 ఆది అష్టమి ఉ. 7.59 గం. వ.
నవమి తె 5.30 గం. వ.
24 సోమ దశమి రా. 3.07 గం. వ.
25 మంగళ ఏకాదశి రా. 12.51 గంవ.
26 బుధ ద్వాదశి రా. 11.04 గం. వ.
27 గురు త్రయోదశి రా. 9.28 గంవ.
28 శుక్ర చతుర్దశి రా. 8.20 గం. వ

—విమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ★

ఉషావారి నూతన కానుక

kohinoor USHA

సీలింగ్ ఫ్యాన్‌లు

★ తగ్గింపు ధరలతో లభించును ★

SALES & SERVICE ESTD 1939

సాయినాథ్ అండ్ కంపెని

ట్రంకు రోడ్ - నెల్లూరు. ఫోన్: 78

అడ్రసు మార్పు

"రాజు ట్యుటోరియల్స్" HEAD OFFICE ను, FISH MARKET కు ఎదురుగా ఉన్న మా బ్రాంచి క్రింది భాగానికి మార్చినాము.

RAJU TUTORIALS
Opp. Fish Market - Nellore.

'నల్లి' వారి

సూపర్ సౌండ్ హారన్



స్కూటర్లు, మోటార్ సైకిళ్ళు,
మోపెడ్స్‌లకు బ్యాటరీతో పనిలేని
అత్యధిక సౌండ్ నిచ్చు హారన్

భారతదేశంలో మొట్టమొదటసారిగా ప్రవేశపెట్టబడినది.

వివిధమైన అల్టరేషన్ లేకుండా దీనిని అమర్చుకొనవచ్చును

డిస్ట్రిబ్యూటర్స్

ప్రకాష్ ఎలక్ట్రానిక్స్

మురళీకృష్ణ దగ్గర
నెల్లూరు-3 ఫోన్: 592

రోటరీక్లబ్ - గూడూరు

ఉచితనేత్రచికిత్సాశిబిరము

పై క్లబ్ ఆధ్వర్యమున ఈ క్రింద కనుపరచిన గ్రామములలో నిపుణులైనవైద్యులు రోగులను పరీక్షించెదరు. అవసరమైనవారికి ఆపరేషన్లు చేయబడును

తేదీ	గ్రామము	స్థలము
5.9.81 ఉదయం 8 గంటల నుండి 12.00 గం॥ వరకు	రాపూరు	సి. వి. కృష్ణయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల
5.9.81 మధ్యాహ్నం 2.30 నుండి 6.00 గం॥ వరకు	కలిచేడు	సీతారామ హైస్కూల్
6.9.81 ఉదయం 8 గంటల నుండి 12.00 గం॥ వరకు	చింతవరం	ప్రాథమిక ఆరోగ్య చికిత్సాకేంద్రము
6.9.81 మధ్యాహ్నం 2.30 నుండి 6.00 గం॥ వరకు	వాకాడు	జి. వ. ఉన్నత పాఠశాల
12.9.81 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గం॥ వరకు	గూడూరు	డి. ఎస్. ఆర్. కమ్యూనిటి హాల్

అవసరమైన రోగులకు 13-9-81 తేదిన గూడూరు డి యస్. ఆర్. కమ్యూనిటీ హాలులో ఆపరేషన్లు చేయబడును.

రోగికి రోగితోపాటు వచ్చే వ్యక్తికి వారం రోజులపాటు ఉచిత భోజనవసతి కల్పించబడును ఆపరేషన్లు చేసిన రోగులకు ఉచితముగా కంటి అద్దములు యివ్వబడును.

గమనిక: పైన పేర్కొనిన తేదులలో తాసితెకుదుగా చూపిన గ్రామములలో నేత్రవైద్యులతోపాటు దంత, చర్మ, గొంతు, చెవి, ముక్కు వైద్యనిపుణులు రోగులను ఉచితముగా పరీక్షించి, మందులు యిచ్చెదరు ఈ సదవకాశమును ప్రజలు వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాము.

దాతలు: డి. ఎస్. ఆర్. చారిటీస్ గూడూరు

డా॥ ఎస్. వి. నరసింహులు — సెక్రటరి.
ఎస్. వి. మహీధరరెడ్డి — ప్రెసిడెంటు.

నెల్లూరు డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో

O. S. No. 149/81

Represented by its Secretary.

-వాది

1. శ్రీ కోటలింగం (S/o నారయ్య)

2. వుల్లిపాటి రామపులు

(S/o కోటయ్య) -ప్రతివాదులు

యీ దావాలో మీ మీద దావా దాఖలు చేసినందు మీకు గాను అతీవులు చేసి 5.9.81 ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలెను, లేనియెడల మీ పరోక్షమున తీర్పు చేయబడునని తెలుపనైనది.

—బి. వి. ఎస్. అనంత్, వాది అడ్వకేటు

గుంటూరు ఎ-4 డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో

O. S 1599/1980

Between:-

State Bank of India Guntur.

-Plaintiff.

and

గుమ్మడపల్లి యల్లమందయ్య ఎ.డి. హా.

- దావా నోటీసు -

వాది ప్రతివాదిగార్లపై రాసుకొనిన దావా 12-9-81 లు వగైరా ఎరచు గాపటకు పై నెంబరున దావా దాఖలు చేయగా ప్రతివాది దావా నోటీసును తీసుకొనక తిరస్కరించి చేయుచున్నందున దావా నోటీసు పేపరు పబ్లికేషను ద్వారా జారీ చేయుటకు అర్డరు కాబడినది. కనుక ప్రతివాది తే 1.9.81 దీ పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తమకు గల అభ్యంతరములను తెలుపుకొనవలెను. ప్రతివాది గైర్హాజరైనందు దావా ఏకపక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—బి. దత్తాత్రేయులు, వాది తరపు అడ్వకేటు

చెల్లనేరపు

సర్టిఫికేట్ గూడూరు నివాసినైన నేను ... ముగా అందరికీ తెలియజేయునదేమనగా నా సంతకపు పోర్జరీతో కొంతమంది అబద్ధపు పత్రములు పుట్టించు చున్నట్లు తెలియుచున్నది. నా ఎరుకచేత లేకుండా వ్రేలిముద్ర లేనిదే ఏరకమైన పత్రములు చెల్లవు. నేను ఈనాటివరకు ఎవ్వరికీ ఏ పత్రమూ వ్రాసి ఇవ్వలేదు. ఆ రకమైన పత్రాలకు నేను బాధ్యుడనుకాను. వారే బాధ్యులు. అట్లు జరిగిన నేను తీసుకొను న్యాయ క్రిమినల్ చర్యలకు బద్ధులగుదురు.

జి. బలరామిరెడ్డి

In the Court of the Prl. Dist. Munsif Nellore

E. P. No. 294/80

O. S. No. 937/78

Lio Finance & Chit Funds (P) Ltd Nellore -D H R

1. Doniparthi Kannaiah 2. Nata Rajendraprasad (3) B. Yusuff Khan -J Dr

3వ జె. డి. అయిన బి. యూసుఫ్ ఖాన్ అలియాస్ నెల్లూరు రిప్రెజెంటింగ్ కంపెనీ 15,456 నుండి ... పోలీసు స్టేషను ... యున్నారు. 3వ జె. డి. బి. యూసుఫ్ ఖాన్ ఆస్తి పోటీను జారీ నిమిత్తం 28-8-81 తేదికి వాయిదా వేసియున్నారు. ఆరోజు పగలు 11 గంటలకు పైకోర్టుకు హాజరై అభ్యంతరములు ఉన్నయెడల తెలుపవలెను. లేనిచో మీ పరోక్షంలో తీర్మానించబడును.

—కె. రాజగోపాలరెడ్డి, అడ్వకేటు.

జ్యోతి ఆత్మహత్య

(4 వ పేజీ తరువాయి)

మోసంచేస్తున్నారంటే, ఊహించుకోవచ్చు.

ఇంకోమాట-"నేను మిమ్మల్ని I love you అనలేకాదు. I like you అన్నది. మీ Future లో అలా అంటానేమోనని?" అని రాశారు వీరేంద్రనాథ్. ఆకలు మోసులు వేయిస్తున్నారు. స్వచ్ఛంగావున్న హృదయం పంకంమీద అల్లిబిల్లి రాతలు రాస్తున్నారు.

మరొక జాబు రాశాడు- జులై 25 తేదీ విజయవాడ వస్తున్నాననీ; ఉదయం 8 కి హోటల్‌కి రమ్మని 'విజయవాడకు నీ కోసమే వస్తున్నా' నన్నారు.

జులై 25 ఉదయం జ్యోతి వీరేంద్రనాథ్‌ను హోటల్లో కలుసుకుంది. అప్పుడా గదిలో మరొక నవలా రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తికూడా వున్నారు. వారు కాసేపు మాట్లాడుకున్నారు. ఏమి మాట్లాడుకొన్నారో తెలియదుగాని, గదిలోకి వెళ్ళేప్పుడు కళకళలాడుతూండిన జ్యోతిముఖం, వెలుపలికి వచ్చేప్పుడు వెలవెలబోతూ ఉండట.

రెండురోజుల తర్వాత- జులై 28 తేదీన- జ్యోతి ఆత్మహత్య చేసుకొంది. తన యింట్లో ఎవరూలేని సమయంలో, సీలింగ్ ఫ్యానుకు ఉరేసుకొని చనిపోయింది.

చనిపోతూ తనతండ్రికీ, సోదరికీ జాబులురాసిపెట్టింది వీరేంద్రనాథ్‌కుకూడా ఒకపెద్దజాబురాసిపెట్టిపోయింది. అక్కడ రాసిన జాబులో తను వీరేంద్రనాథ్‌ను ప్రేమించాననీ, అతనుకూడాతనను ప్రేమించినట్లుచెప్పాడుకాని, అతను తన శరీరాన్నిమాత్రమే కోరుతున్నట్లు తెలిసిందనీ; ఇక జీవచ్ఛవంలాగ బ్రతకడం కన్నా చావడంమేలనుకొన్నాననిరాసింది.

వీరేంద్రనాథ్‌కురాసినజాబులోంచికొన్ని భాగాలు వినండి-

"నేనేమీ మిమ్మల్ని మీభార్యకంటే ఎక్కువగాప్రేమించమని, మీ హృదయాన్ని నాకిచ్చెయ్యమని అడగలేదే! కొంచెంప్రేమ, ఆప్యాయత,మీకునావారు అని చెప్పుకోవడానికి మనసుమాత్రం యివ్వమనిఅడిగాను కాని మీరు ఎంత తేలిగ్గానేశారు 'we are friends only' అని"... "వీరేన్! మిమ్మల్ని ఒక విషయం అడిగదలచుకొన్నాను. మీరు మీ భార్యను తప్ప ఇంకెవర్నీ ప్రేమించ లేనప్పుడు, నేనుమిమ్మల్ని 'ఐలవ్‌యూ' అనిఅంటే, 'ఎదెలాకుదురుతుంది? నాకు పెళ్లయింది. నీప్రేమను స్వీకరించలేను' అని మొదటేచెప్పొచ్చుగా! అంతేమీఉద్దేశం ఏమిటో నాకిప్పటికీఅర్థంకావడంలేదు

"...మీరు చాలా తెలివైనవారు. మరి మీ భార్యను మీరింతగా ప్రేమిస్తూవుంటే, ఒప్పుకున్న అమ్మాయిలందరితోనూ ఎందుకు మీరు ఎంజాయ్ చేయడం? అసలింతకీ మీ భార్య, మీ భార్య మీద మీకున్న ప్రేమ, మీ భార్యకు మీమీదున్న ప్రేమా ఎప్పుడూ గుర్తురావటంలేదా?... మీ రచనల్లో, పాత్రలన్నింటిలో ఎంతో నైతిక విలువలు గలవిగాను, హీరోలను హీరోయిన్లను ఎంతో ఉదాత్తంగాను చిత్రీకరిస్తారుకదా! మరి నా ప్రేమను అర్థం చేసుకున్నది యింతేనా? నేను 'ఐ లవ్ యూ' అని రాసినప్పుడు మీరు 'థ్యాంక్యూ' అని ఎందుకు రాశారు? తర్వాత నీప్రేమ అక్కర్లేదు, నిన్ను ప్రేమించలేను అని ఎందుకన్నారు....

"...నేను రాత్రంతా బాగా ఆలోచించి ఒకనిర్ణయం తీసుకున్నాను. నేనెలాగూ మిమ్మల్ని మరచిపోలేను. మీరెలాగూ నన్ను ప్రేమించలేరు. మీఆర్గుమెంట్ కూడా ఒప్పుకోలేనంతే నేను ఈ విరాళను విరా దరణను భరించలేను. నేను చాలా సెన్సిటివ్. అందుకేనేను చచ్చిపోవాలనుకుంటున్నాను.

"...కోరికలు తీరకుండా చచ్చిపోతే దయ్యాలవుతారని మా అమ్మగారు చెప్పేవారు. అలా అయితే నేను దయ్యమై హైదరాబాదు వస్తాను. నిన్ను చూస్తూ హాంటు చేస్తూ ఉంటాను..... I love you...ఆరిపోయిన జ్యోతి"

ఇదీ జ్యోతి జాబు ఈ జాబులూ, ఈ ఉదంతమంతా తెలుగుదినపత్రికల్లో అచ్చు అయ్యాయి ముఖ్యంగా 'ఈనాడు' ఈ ఆత్మహత్యా ఉదంతాన్ని, ఇందులో వీరేంద్రనాథ్ ప్రమేయాన్ని బాగా కూపీ లాగింది. ఈ వ్యవహారమంతా రచ్చకెక్కడంతో పోలీసు 'దర్యాప్తు' సాగించక తప్పలేదు. వీరేంద్రనాథ్‌ను, మల్లాది వెంకటకృష్ణమూర్తిని విజయవాడపిలిపించి విచారణ జరిపించామన్నారు. వీరేంద్రనాథ్ విజయవాడలో పోలీస్ క్లబ్బులో విడిది చేయడం, పోలీసులు తమ మామూలు ధోరణిలో కాక, అతిథిమర్యాదలతో చూడడం. దీన్నిబట్టి పోలీస్ విచారణమీద చాలామందిలో సందేహాలు కల్గాయి. కడకు ఈ ఉదంతానికి విద్యార్థులు స్పందించి, ఆందోళనకు దిగడంకూడా జరిగింది; ఇంకా జరుగుతూంది

ఈ వ్యవహారమంతట్నీ జాగ్రత్తగా పరిశీలిస్తే, మనకు కొన్నిఅనుమానాలు కలగక తప్పదు జ్యోతి వీరేంద్రనాథ్‌ను ప్రేమించింది, కాని వీరేంద్రనాథ్ వివాహితుడు. ఐనా ఆసంగతి ఆమెకు మొదట తెలియనివ్వకుండా, ఆమెతో ఉత్తర ప్రత్యుత్తరాలు ఆరంభించారు. తొలుత "మిమ్మల్ని కలుసుకోవాలని చాలా అనిపిస్తుంది. ఎందుకో తెలీదు" అని అస్పష్టంగా మొదలుపెట్టి, మెల్లమెల్లగా గ్రంథం నడపడం మొదలుపెట్టాడు "భవిష్యత్తులో మిమ్మల్ని ప్రేమిస్తున్నానని అంటానేమో"-అనేదాకా వచ్చారు 'మెరిసే మీకళ్లు' అంటూ పొగడడం ప్రారంభించారు 'మీకోసమే విజయవాడ వస్తున్నా' నన్నారు. కడకు వీరేంద్రనాథ్ "with love వీరేన్" అయ్యారుకూడా! అక్కడితో ఒక అమాయక హృదయాన్ని పూర్తిగా ఆకట్టుకోవడమేకాక, లేనిపోని ఆశలుకూడా రేకెత్తించారు.

ప్రతిపాఠకురాలూ (పాఠకుడూ) తాను ఆరాధించే రచయిత (రచయిత్రి) అవివాహితుడే (అవివాహితే) అని ఊహించుకొంటుంది తొలుత. తర్వాత వివాహితుడని తెలిస్తే, నిరాశచెందుతుంది. జ్యోతి కూడా అంతే! పైగా తనకు పెళ్ళయిందన్నవిషయాన్ని, వీరేంద్రనాథ్ కావాలని దాచిపెట్టారు. తాను వివాహితుడని తెలిస్తే, ఆమె తన వలలోంచి జారిపోతుందనే దురుద్దేశంతోనే వీరేంద్రనాథ్ ఈపని చేసివుంటారు. జాగ్రత్తగా పరిశీలిస్తే, వీరేంద్రనాథ్ జాబుల్లో అతని విజయానం బయటపడుతుంది జ్యోతిని అతను ప్రేమించలేదు ప్రేమించలేడుకూడా. కాని ఆ మాట ఆమెకు చెప్పకుండా, ప్రేమించినట్లు-లేదా కపీసం యిష్టపడ్డట్లు, భవిష్యత్తులో ఆ ఇష్టం ప్రేమగా మారవచ్చునన్నట్లు, వ్యవహరించారు. హోటలుగదిలో ఏమి జరిగిందో తెలియదుగానీ, అక్కడ అతని నిజస్వరూపం జ్యోతికి తెలిసిపోయింది. వీరేంద్రనాథ్ తనను కోరుతున్నదేమిటో గ్రహించడంలేదనేటం ఆమెకు స్పష్టమై వుండాలి

పాపం, అప్పటికే ఆమె ఒకసారి ఓడిపోయింది, ఇది రెండోఓటమి. తట్టుకోలేకపోయిందామె. ఆమె చెప్పుకుందీయనుభవాలాపై ప్రేమ్ వీరేంద్రనాథ్ చుట్టూ అనేకమంది ఆరాధకులున్నారు; అందుకు వీరేంద్రనాథ్‌కూడా కర్తవ్యాను కాని కథకు తానుకట్టుకున్నదిగాలిమేడఅని తెలుసుకొంది. నవలల్లో ఆదర్శవంతమైన ఉదాత్త ప్రేమనుచిత్రించే రచయితలు నిజ జీవితంలోకూడా ఉన్నతంగా, సంస్కారవంతంగా ఆదర్శప్రాయంగా వుంటారను కొంది పాపంపిచ్చిపిల్ల! అది అబద్ధమని తేలిపోవడంతో ఆమెగుండెపగిలిపోయింది

వీరేంద్రనాథ్ మనందరివంటి సామాన్యయువకుడే అయితే, ఇంతటి ప్రాముఖ్యం వచ్చేదికాదు; ఎక్కడో మూలయాభైమైళ్ళ దూరంలోవున్న మేము యింత వివరంగా రాయాల్సివచ్చేదికాదు. కాని వీరేంద్రనాథ్ ఒకరచయిత. ఈనాడు ఆంధ్రదేశంలోని అగ్రశ్రేణి రచయితల్లో ఒకడుగా చెలామణీ అవుతున్న ప్రసిద్ధుడు. రచయితగా జ్యోతి అతడ్ని ఆరాధించింది; రచయితగానే అతను జ్యోతిని ఆకర్షించారు.

ఈపరిస్థితిలో ఒకరచయితగా వీరేంద్రనాథ్ బాధ్యతేమిటి? ఆమెకు నిజంచెప్పనక్కరలేదా? ఆమెను సరిదిద్ద నవసరంలేదా? ఆమెను ఊహాసౌధాల విర్మించుకోవద్దని వివారించవచ్చేదా? అవని చెయ్యకపోగా, ఆమెను పెడదారిపట్టించారు. అబద్ధాలు చెప్పాడోలేదోగాని, నిజంమాత్రం వెల్లడించలేదు. తనను అభిమానించి ఆరాధించే పాఠకురాలి అమాయకత్వాన్ని, వంచనతో అనుభవించి వదిలెయ్యడానికి పూనుకున్న వీరేంద్రనాథ్, ఆమె ఆత్మహత్య చేసుకున్నతర్వాత 'అందరిలాగానే ఆమెకు సానుభూతి' ('ఈనాడు' యింటర్‌వ్యూ) అని అనగల్గాడంటే; తాను తండ్రివాటు బిడ్డమాదిరి వ్యవహరించాడంటే ఏమనుకోవాలి?

వీరేంద్రనాథ్ నేరం చేశాడోలేదో న్యాయస్థానం నిర్ణయించాలి కాని, వీరేంద్రనాథ్ ఒక బాధ్యతగల్గిన రచయితగా మాత్రం వ్యవహరించలేదు. అసలు రచయితగా తనకొక సామాజిక బాధ్యతవున్నదనే స్పృహ వీరేంద్రనాథ్‌కు లేదని అతని రచనలు చదివితే తెలుస్తుంది వాటిగూర్చి వేరేచెప్పాలా. ★

పెండ్లిండ్లు

(4 పేజీ తరువాయి)

వెర్రిగా అభిమానిస్తున్న హోటల్ మరొకటి వుండదు. మూడేళ్ళలోనే యింతటి పేరు ప్రఖ్యాతి నార్జించిన ఆ హోటల్ యజమాని ఎవరోకాదు; మనవారు, మన నెల్లూరీయుడు, హోటల్ మంజు, మంజు మిఠాయలను మనకిచ్చిన సహృదయ మిత్రుడు శ్రీ కె. వి. రమణారెడ్డి

రమణారెడ్డి తనకుమార్తె అనూరాధకు, మాచెర్ల వారిపాలెం వాసి, ప్రస్తుతం అమెరికాలో డాక్టరుగా స్థిరపడిన ఎన్. జనార్దనరెడ్డికి ఇటీవల బెంగుళూరులో వివాహం జరిపించారు. పెళ్ళి ఎంత గొప్పగా జరిగిందంటే 'గ్రాండ్' అన్నమాట. దానికితప్ప మరొకదానికి వుపయోగించడానికిలేదన్నంత వైభవంగాజరిగింది

మద్రాసు "సీ"

మద్రాసు నీ రికార్డ్సు ఆగస్వామి, నెల్లూరీయుడు శ్రీ వల్లంపల్లి కేశవాచంద్ర రెడ్డి తనవివాహం. అంటే స్వర్గీయ వల్లంరెడ్ల కృష్ణారెడ్డి కుమార్తె. బి. ఎస్‌సి. పట్టభద్రురాలు, విజయలక్ష్మికి, బెంగుళూరు. శ్రీ బి. ఎస్. రెడ్డి కుమారుడు బి. ఎస్‌సి. పట్టభద్రుడు పాండురంగారెడ్డికి జూలై 28 తేదీన వెంకటేశ్వర కళ్యాణమండపంలో పెళ్ళికాదు.

విమల్ సిల్క్

విమల్ సిల్క్స్ హౌస్ రాగస్వామి శ్రీ ఇన్నమూరి కోటేశ్వరరావు తమ్ముడు ఎం. ఎస్‌సి పట్టభద్రుడు ఉదయభాస్కర్‌కు, చింతలూరిపేట. శ్రీ బయ్య నాగేశ్వరరావు కుమార్తె ప్రమీలారాణి [బి. కామ్] వివాహం చింతలూరిపేటలో 9 తేది జరిగింది. 11 తేది పాండురంగ అన్నదాన సమాజంలో విందు. ఆన్నీ వసందుగానే ఉన్నాయి.

గూడూరు వివాహం

మాటలో మన్ననలో సంస్కారం, గాంభీర్యం ఉట్టిపడేసహృదయుడు, గూడూరు పాసూర్ డాక్టర్ శ్రీ వి. భుజగేంద్రరావు కుమార్తె - అంటే రిటైర్డ్ తాసిల్దారు శ్రీ వల్లూరు కొండయ్య నాయుడు మనుమరాలు-భాగ్యలక్ష్మికి;

చీరాలలో బి. ఎస్. సి. గావుటున్న కోటపల్లిగూడూరువాసి పేరుకలిగిన గుణసంపన్నుడు శ్రీ కోటపల్లి ధర్మయ్య కుమారుడు ఎం. బి. బి. ఎస్. తర్వాత ఇప్పుడు ఎం. డి. చేస్తున్న డాక్టర్. మురళీకృష్ణకు జూలై 17 తేదీన గూడూరు శ్రీరాం థియేటరులో కన్నుల పండుగగా వివాహం జరిగింది గూడూరంతా కళ్యాణమండపంలో కళకళలాడింది ★

సంతాపము

వైశ్యప్రముఖులు, విద్యాదాత, శ్రీ సర్వోదయ కళాశాల స్థాపకులు, శ్రీ వాకాటి సంజీవ శెట్టిగారి అకాల మరణానికి చింతించుచూ వారి ఆత్మకు శాంతి కలిగి పుణ్యలోకప్రాప్తి కలుగునట్లు దేవుని ప్రార్థించుచున్నాము. దుఃఖసాగరములో వున్న వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి సంతాపములు తెలియజేయుచున్నాను.

రొంపిచెర్ల
వొమ్మిన సుబ్రహ్మణ్యం
ప్రెసిడెంటు, శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ.
నెల్లూరు, బద్వేలి, ప్రొద్దుటూరు, అనంతపురం, కర్నూలు, చిత్తూరు.

నెల్లూరు మున్సిపాలిటీవారి

ప్రకటన

ఇందువలన యావన్మందికి తెలియజేయునదేమనగా నెల్లూరు పురపాలక సంఘంవారి జలగం వెంగళరావు మున్సిపల్ బిల్డింగు పైభాగముకొరకు వాగము 1.9.81 తేదినుండి 31.8.86 తేదివరకు నెలసరి అద్దెమీద హక్కును మున్సిపల్ ఆఫీసులో 28.8.81 వ తేది (శుక్రవారము) ఉదయం 10.00 గం॥లకు మున్సిపల్ కమీషనరుగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఏ యితర అధికారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును.

పాటలో పాల్గొనుటకు షరతులు మున్సిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో సంప్రదించి తెలుసుకొనవచ్చును.

ఈ రామచంద్రారెడ్డి
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్

దాసరి 'మనవడు' దర్శకుడయ్యాడు!

దాసరి మనవడు దర్శకుడవుతున్నాడంటే మీకు ఆశ్చర్యంగా వుంది కదూ! దాసరి అంత మాటిమాటికీ పెళ్ళి కాకుండానే మనవడెలా పుట్టాడంటారు. వయసు కాకపోయినా దర్శకుల్లో పెద్దవారేగా! దాసరి నారాయణరావు శిష్యుడు రాజాచంద్ర; ఆయన శిష్యుడు ఎస్. రవీంద్రరెడ్డి యువకుడు. జలగం ఆర్ట్ క్రియేషన్స్‌వారి చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. శిష్యుడి శిష్యుడు మనవడితో సమానమే కదా! రాజాచంద్రగారి దగ్గర సహాయ దర్శకుడుగా చేశాడు. అనుభవాన్ని సంపాదించిన తర్వాత యువకుడే చిత్రనిర్మాతగా మారి వారు పూనుకున్నారు. శ్రీమతి సింగ్ దర్శకత్వం వహించిన "హార్ మగతే హార్" హిందీ చిత్రాన్ని తెలుగులో నిర్మించబోతున్నారు. ఈ చిత్రం 17 సంవత్సరాల క్రితం వచ్చింది. సినిమాల కథనంలో ఈనాడు వచ్చిన మార్పుల దృష్ట్యా రచయిత బంధ్యాలగారితో మార్పులు చేయించాలనుకున్నారు. అందువల్ల దాసరి ఎవ్వరో దర్శకత్వ మహిమ కోసం చేరిపోయారు.

సినిమా ✳ కొలను బ్రహ్మానందరావు

ఈ సందర్భంగా నిర్మాతలు ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఏర్పాటుచేసిన దర్శకుడి పరిచయంచేశారు. ఆనాటి సమావేశంలో రాజాచంద్ర మాట్లాడుతూ "దాసరిని తాత నుచేసిన ఘనత నాకు దక్కింది" అని రవీంద్రరెడ్డి అదృష్టవంతుడేనని, భారీ తారాగణంతో చిత్రాన్ని నిర్మించే నిర్మాతలు అయనకు దొరికారని వారికి నష్టం కలుగకుండా విజయంతో వెలసిన బాధ్యత రవీంద్రరెడ్డిపై వున్నదని రాజాచంద్ర అన్నారు.

రవీంద్రరెడ్డి మాట్లాడుతూ "నేను 16 సంవత్సరాలుగా ఈ నిర్మాతలతో నాటక ప్రదర్శనలకు దర్శకత్వం వహించాను. ఆరోజుల్లోనే వారు చిత్రాన్ని నిర్మించాలని నన్ను దర్శకత్వం నిర్వహించమని అడిగారు. కాని నేనే వద్దన్నాను సినిమా అనుభవంలేనిదే దర్శకత్వం చేపట్టడం మంచిదికాదన్నాను. అందుకని నన్ను వారే వర్షించి [illegible] చేశారు. ఈ చిత్రంలో శోభన్‌బాబు హీరో. సుజాత హీరోయిన్. సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రమణమూర్తి వంటివారు ఎన్నికైన తారాగణం. సెప్టెంబరునెలలో పాటలరికార్డింగ్, అక్టోబరులో రీరికార్డింగ్ చేసేందుకు సంగీతదర్శకుడు చక్రవర్తి అంగీకరించారు. నవంబరు రెండవ తేదీనుంచి డిసెంబరు 18 వరకు షూటింగ్ జరిపి మార్చిలో విడుదల చేస్తాం" అన్నారు.

చిత్రనిర్మాతల్లో ఒకరయిన జాగర్లమూడి ఆదినారాయణరావు ప్రసంగిస్తూ "మేము సినిమా తీస్తామంటే మిత్రులు చెరబండరాజు వద్దని వారించారు. అయినా సినిమారంగంలోని పరిస్థితుల్ని అవగాహన చేసుకొని రంగంలోకి దిగాం. మొదట్లో సామాజిక స్పృహ ఉన్న చిత్రాన్నే నిర్మించాలనుకున్నాం. కాని మేము ముందు వ్యాపారపరంగా నష్టం రాకుండా ఉండాలి 'రిస్క్' లేని ఈ చిత్రనిర్మాణానికి పూనుకున్నాం" అన్నారు.

చంద్రకళ పెళ్లి చేసుకుంది!

కొంతకాలంగా తెరమరుగైన సినీనటి చంద్రకళ ఆగస్టు 18 తేదీన జావీద్ అనే ముస్లిం యువకుని రిజిష్టరు పెళ్ళి చేసుకుంది. జావీద్ డాన్‌బాస్కోలో చదువుతున్నప్పుడు చంద్రకళ సోదరుడు కూడా అదేస్కూల్లో చదువుకునేవాడు. ఆ ఇద్దరూ స్నేహితులు కావటంతో జావీద్ చంద్రకళ ఇంటికి వస్తూపోతుండేవారు. ఆ పరిచయం పరిణయంగా మారింది. ఇప్పుడు వివాహానికి దారితీసింది. రెండు కుటుంబాల పెద్దలూ ఈ వివాహానికి అంగీకరించారు.

జావీద్ అరబ్‌దేశం దుబాయ్‌లో వ్యాపారం చేస్తున్నారు. వివాహం కాగానే చంద్రకళ దుబాయ్ వెళ్ళిపోతుంది. సినిమాల్లో ఇకమీదట నటించే అవకాశంలేదు.

మాదాల సారథ్యంలో "విప్లవశంఖం"

యువతరం కదిలింది, ఎర్రమల్లెలు చిత్రాల కథకుడు, నటుడు మాదాల రంగారావు సారథ్యంలో యువతరం పిక్చర్స్

—కొరవ 13 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

ఎం. నందగోపాల్ — నెల్లూరు

ఎన్. టి. ఆర్ "అల్లూరి సీతారామరాజు" తీస్తానంటూ వాయిదా వేస్తున్నారు. కృష్ణకూడా "ఛత్రపతి శివాజీ" తీస్తానంటూనే వాయిదా వేస్తున్నారు. దాసిగా హీరో యిట్లా చెయ్యడమేమిటి?

★ వచ్చే సంవత్సరం కృష్ణ "ఛత్రపతి శివాజీ" చిత్రాన్ని తీస్తామంటున్నారు.

ఎన్. వి. విజయభాస్కరరావు — పొదలకూరు

"కొత్త జీవితం"తో తెలుగు సినీజీవితం ప్రారంభించి, 'మౌనగీతం' పాడుకొంటున్న సుహాసిని అడ్రసు?

★ సుహాసిని, ఎల్డామ్స్ రోడ్, మద్రాసు 18

కె. వి. సత్యనారాయణ — గూడూరు

ఒక సినిమా విజయానికి కారణం ప్రేక్షకులు కాబట్టి దాని విజయోత్సవాలలో ప్రేక్షకులు పాల్గొనడం సమంజసం, కాని కనీసం ఎంతోమంది చెప్పినట్లు అభిమాన సంఘాలను సైతం శతదినోత్సవాలకు ఆహ్వానించడంలేదు ఇది అన్యాయం కాదా?

★ 'ప్రేమాభిషేకం' శతదినోత్సవం విజయవాడలో ఘనంగా జరిపినప్పుడూ అభిమాన సంఘాలవారు, ప్రజలు క్రమశిక్షణతో నడచుకోలేదు. జరిగింది. 'ఆకలి మొగాడు' శతదినోత్సవం మద్రాసులో జరిగినప్పుడు కృష్ణ అభిమానులు పాల్గొని సాధన చేశారు. కృష్ణకు కోపంకూడా వచ్చింది. ఎన్.టి.ఆర్. చిత్రం శతదినోత్సవ సందర్భంలోనూ అభిమానులు తాజ్ కోరమాండల్ హోటల్లో మూకుమ్మడిగా నృత్యం గొడవచేశారు. ఇలా వారి అభిమానాన్ని చూపిస్తే ఎలా?


డి. వి. శ్రావణకుమార్ — నెల్లూరు

కొందరు తారలు సినీజీవితం ముళ్ళబాట వంటిది అంటూనే ఆ బాటలోనే నడుస్తారు ఎందుచేత?

★ అది గులాబీ చెట్టుకున్న ముళ్ళలాంటిదని వారి వుద్దేశం.

—కొరవ 13 వ పేజీలో

> **ప్రశ్నలు**
> ఈ క్రింది చిరునామాకు పంపండి—
> కొలను బ్రహ్మానందరావు
> 29, రంగస్వామి గ్రామణివీధి,
> మద్రాసు - 600024





కృష్ణాపట్నంకాల్వలో శవం- ఎవరీ యువకుడు?

రిస్తే గల్యుపిదారాలు తెలియవచ్చునని, 300 అక్షరాల నిమోలు మాత్రం కొరతగా తేలింగా కాబోలో కానీ, దేవాలయంలోని పూజారి ఏమో కానీ, దేవాలయంలోని పూజారి ఏమో కానీ, దేవాలయంలోని పూజారి ఏమ

ఆగస్టు 15

[5 పేజీ తరువాయి]

రెండేళ్ళుగా అధికారుల చేతుల్లోనే ఉన్నాయి. వాటికి కొత్తగా ఎన్నికైన నాయకులు విముక్తి కల్గించారు.

సమితికి స్వాతంత్ర్యంలేదా?

ఆత్మకూరు సమితికి స్వాతంత్ర్య దినోత్సవం మాటే పట్టినట్లు లేదు. బి డి ఓ కూడా ఆరోజు గైర్హాజరట. దేశ స్వాతంత్ర్యమంటే ఇంత అలక్ష్యమైతే ఎలా అధికారులకు?

పంచాయతీ కార్యాలయంలో మాత్రం సమితి అధ్యక్షుడు గంగవరపు తిరుపతి నాయుడు జెండా ఎగురవేశారు. పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ మోహన్ మాట్లాడారు.

మినగల్లు ప్రత్యేకత

బుచ్చి సమితి మినగల్లులో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. నవోదయ యువకమండలి తరఫున, వారి గ్రంథాలయంలో శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి పత్రికావిభాగం ప్రారంభించారు. హెల్త్ అసిస్టెంట్ చేత హరిజనవాడలో పరిశోధన పంపకం చేశారు.

దొడగుడిపాడు-పీధులు చిమ్మారట!

దొడగుడిపాడు అప్పర్ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు ఒక మంచిపని చేశారు; విద్యార్థులను తెల్లవారుఝామునే నిద్రలేపి వీధులన్నీ చిమ్మించారట. తప్పెట్లు తాళాలు, జాతీయగీతాలాపనతో ఊరేగింపు కూడా జరిగింది. సర్పంచ్ శ్రీ పల్లమాని చినమునుస్వామినాయుడు జెండా ఎగురవేశారు. హెడ్మాస్టరు శ్రీ జలదంకి సుబ్రహ్మణ్యం, శ్రీ బి. ఓబయ్య నాయుడు మాట్లాడారు. శ్రీ ఎస్. కె ఇస్మాయిల్, శ్రీ వి. వెంకటసుబ్బయ్య పిల్లనోరు తీపిచేశారు.

పంచేడు - పిల్లల ఆదర్శం

బుచ్చిసమితి పంచేడు ప్రాథమికపాఠశాల విద్యార్థులు, స్వాతంత్ర్య దిన సందర్భంలో తలాఒకరూపాయి చందా వేసుకొని తమ స్కూలుకు గడియారం బహూకరించారట వారి ఆదర్శం పెద్దలు నేర్చుకోవడం బాగుంటుంది. సభలో సర్పంచ్ శ్రీ బి రాజేశ్వరరావు జెండా ఎగురవేశారు. హెడ్మాస్టరు శ్రీ బి వెంకయ్య, ఉపాధ్యాయులు శ్రీ ఎం. దేవదానం, శ్రీ బి. ఎల్. ప్రకాశరావు మాట్లాడారు.

కలువాయి నీళ్లట్యాంకు

కలువాయి ప్రాథమికపాఠశాలలో పొదలకూరు సమితి అధ్యక్షుడు వజ్రాలవిష్కరించారు ఎమ్మెల్యే శ్రీ టి సుందరరామిరెడ్డి నీళ్ల ట్యాంకు ప్రారంభించారు. ఈ ట్యాంకును గాదంశెట్టి సుబ్రహ్మణ్యంశెట్టి నిర్మించి ఇచ్చారట. సభను రాపూరు ఎమ్మెల్యే శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు అధ్యక్షించారు. శ్రీ అబ్దుల్‌సలాం వందనాలు చెప్పారు.

ఎల్. ఐ. సి.

నెల్లూరు ఎల్. ఐ. సి. స్పోర్ట్స్ రిక్రియేషన్ క్లబ్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శ్రీ డి. వి. శేషగిరావు ప్రారంభించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ కె. హరినాథరావు వందనాలు చెప్పారు.

• • •

ఇందుకూరుపేటసమితి కొరుటూరులో ఆగస్టు 16 తేదీ పవిత్రోత్సవం జరిగింది. అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి మొక్కలు నాటారు. సర్పంచ్ శ్రీ వట్నం మాధవరెడ్డి జెండా ఎగురవేశారు. సభలో బి. డి. ఓ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు; శ్రీ ఆర్. గణపతిశాస్త్రి శ్రీ వై. వరదయ్య, హెడ్మాస్టరు శ్రీ బి. ఎల్. భాస్కరరావు మాట్లాడారు. శ్రీ బి వీరభద్రయ్య వందనాలు చెప్పారు.

బుచ్చి సమితి తురిమెర్ల పాఠశాలలో సర్పంచ్ శ్రీ కోటంరెడ్డి కృష్ణారెడ్డి జెండా ఎగురవేశారు; ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. సాంబశివారెడ్డి అధ్యక్షించారు.

o o o

నాయుడుపేటతాలూకా తోపసూరురాజు పాళెంలో సర్పంచ్ శ్రీ ఎం. వరదరాజు జెండా ఆవిష్కరించారు. శ్రీ బి. రమణయ్య, శ్రీ వి. సుబ్బరాఘవయ్య మాట్లాడారు.

o o o

గూడూరుతాలూకా నెర్నూరు అప్పర్ ప్రైమరీ పాఠశాలలో సర్పంచ్ శ్రీ ఆటపర్తి శంకరరెడ్డి జెండాఎగురవేశారు.

o o o

ఆత్మకూరు తాలూకా కచ్చేరి దేవరాయిపల్లెలో నేతాజీకాన్వెంటుస్కూలు ఆగస్టు 16 జరిపింది

o o o

వెంకటాచలం సమితి వెంకటసాకెం స్కూలులో. గ్రామమున్సిఫ్ శ్రీ ఇసనాక బాలకృష్ణారెడ్డి జెండాఎగురవేశారు. పంచాయతి ఉపాధ్యక్షుడు శ్రీ మునుకూరు వెంకట సుబ్బారెడ్డిఅధ్యక్షించారు, శ్రీ పెన్నేలంగి టి సుబ్రహ్మణ్యం మాట్లాడారు.

o o o

గూడూరు శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్‌లో శ్రీమతి ఇందిరా నరసారెడ్డి జెండా ఎగురవేశారు. శ్రీమతి ఎం. సరోజినీదేవి అధ్యక్షించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీ ఎం. రాజేశ్వరి వందనాలు చెప్పించారు.

o o o

పొట్టిపాడు-పల్లెలో సిండికేట్‌బ్యాంకు మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ జెండా వేదికను రిబ్బను కత్తిరించి, జెండా ఎగురవేశారు ఈ వేదికను విద్యార్థులే కట్టారట. హెడ్మాస్టరు శ్రీ పైనపురం ధర్మయ్య మాట్లాడారు పారిశ్రామిక సంఘ కార్యదర్శి వందనాలు చెప్పారు.

o o o

సూళ్ళూరుపేట పంచాయితి ఆఫీసులో సర్పంచ్ శ్రీ కాళంగి రాజగోపాలశెట్టి జెండా ఆవిష్కరించారు.

o o o

బుచ్చి సమితి చెల్లాయపాళెం గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో జెండా ఎగురవేసే కార్యక్రమానికి ఉపాధ్యాయ ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీనరసయ్య అధ్యక్షించారు. సర్పంచ్ శ్రీ దొండ్ల వెంకయ్య, ఉపసర్పంచ్ శ్రీ ఎ. ఆదిరెడ్డి, శ్రీ నెల్లూరు వెంకయ్య మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి వెంకట్రామయ్య కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ కె. వి మిఠాయిలు పంచారు. ★

సినిమా

(11 పేజీ తరువాయి)

వారి 'విప్లవశంఖం' చిత్రం శ్రీశ్రీవ్రాసిన పాట రికార్డింగ్‌తో ఆగస్టు 16 వ తేదిన విజయాగార్డెన్స్ డీలక్స్ థియేటర్‌లో ప్రారంభమైంది

'యువతరం కదిలింది' లో విద్యార్థుల సమస్యలు, ఎర్రమల్లెలులో కార్మిక సమస్యలు ప్రస్తావించబడగా, ఈ 'విప్లవ శంఖం' లో కళ ప్రజలకోసం అనే అంశాన్ని ప్రస్తావిస్తున్నట్లుగా మాదాల చెప్పారు. ఈనెల 26 తేదీ లోగా చిత్రంలోని పాటలను చక్రవర్తి సంగీత దర్శకత్వాన రికార్డుచేయబడ్తాయని, 'నవతరం' దర్శకత్వం వహించే ఈ చిత్రానికి యు. విశ్వేశ్వరరావు దర్శకపర్యవేక్షణ చేస్తారనికూడా మాదాల అన్నారు. ★

ప్రశ్నోత్తరావళి

(11వ పేజీ తరువాయి)

టి. వి. రమణయ్య — వావిళ్ళ

నేను సినిమాకు పనికొచ్చే కథలు మూడు రాశాను, ఎవరికి పంపమంటారు?

★ దాసరి నారాయణరావు, కట్టా సుబ్బారావులాంటి దర్శకులకు పంపండి.

మోమిడి వెంకటేశ్వరరావు — నెల్లూరు

వచ్చే శాసనసభ ఎన్నికల్లో అక్కినేని నాగేశ్వరరావు గుడివాడనుంచి పోటీ చేస్తారంటున్నారు, నిజమేనా?

★ ఆయన రాజకీయాల్లో దిగరు

ii 'తేగంటలు'లో నటించిన ముచ్చెర్ల అరుణ చిరునామా?

★ ముచ్చర్ల అరుణ, కోడంబాకం పవర్ హౌస్ దగ్గర మద్రాసు 24

ఎూ. ఎస్. — నెల్లూరు

'శంకరాభరణము' తారలు మంజు భార్గవి. తులసి, రాజ్యలక్ష్మి ఇప్పుడెక్కడున్నారు. ఏమిచేస్తున్నారు?

★ మంజుభార్గవి పెళ్ళిచేసుకుని భర్తతో బొంబాయిలో సెటిల్ అయింది తులసి మద్రాసులోనే నుంగంబాకంలో ఉంది రాజ్యలక్ష్మి మద్రాసులో ఉన్నారు అప్పుడప్పుడూ సినిమాల్లోనటిస్తున్నారు. ★



ఫోన్ : 445, 436

సన్నకారు రైతులపాలిటి వరప్రసాదిని

మిత్సుబిషి పవర్ టిల్లర్

అమ్మకం మరియు సర్వీసునకు

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్

(ఆథరైజ్డ్ డీలర్స్)

ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు.

"బిజసల్"

శ్వేతకుష్ఠు మూలికా వైద్యం

షుగర్ కంప్లయింట్ (డయాబిటీస్) బ్లడ్ ప్రెషర్ (రక్తపోటు) మరియు సమస్త చర్మవ్యాధులను అద్భుతంగా అరికట్టును: ఒకసారి వాడినచో మీకే తెలియును!

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు

M/S శ్రీ రాజ్యలక్ష్మి ఏజన్సీస్

[Po] కొవ్వూరు (524360)

★ నెల్లూరులో శ్రీ కె యస్ హనుమంతరావు డోర్ నెంబరు 16/7 యం. వి అగ్రహారం వద్ద దొరకును

తిప్పా ఆవారి సత్రం ఎదురువీధి షెడ్ల్యాంప్స్ లాడ్జిఎదురు స్వర్గీయ గుమ్మా క్రీకాష్ణగారి ఇలు.

నెల్లూరు 1వ అ॥ డి॥ ము॥ కోర్టులో

E P. No. 29 of 1981
in O S 625 of 1968

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ -పిటిషనరు (డి. హో)

ఉల్చా క్రిష్ణయ్య S/o రామయ్య -రెస్పాండెంటు [జె డి. ఉ]

సాబా నవలాక్ గార్డెన్స్ -వనాబ్‌పేట నెల్లూరు

ఈ నెంబరు డిక్రీ బాకీకి రెస్పాండెంటు బాబూకు డిక్రీ పెద్యూలు ఛార్జి స్టి. స్టి పైన వారంటు అమలుకు పుత్తర్వు కోరుచూ పిటిషనరు దరఖాస్తు దాఖలు చేయగా కోర్టువారు రెస్పాండెంటుకు ఆర్.22 నోటీసు పంపినందుకు జారీచేసుకొనలేదు. గనుక కోర్టు పుత్తర్వు మేరకు ఈ పత్రికేషణద్వారా తెలుపడమైనది. నోటీసు వాయిదా యగు 5.9.81 తేది పగలు 10 గంటలకు రెస్పాండెంటు పై కోర్టులో హాజరై యుండును గురించి తనకు గల ఆక్షేపణలను కోర్టువారికి తెలియజేసుకొనక తప్పిన యెడల ఆతని పరోక్షమున కోర్టువారివలన ఎక్స్‌పార్టీ పుత్తర్వు పాస్ చేయబడును.

—టి. సుందరరామిరెడ్డి
పిటిషనరు తరపు అడ్వకేటు

తూర్పు గోదావరి జిల్లా ప్రి॥ జి॥ జడ్జి కోర్టులో

O. P. No. 113 81

The A P S R T C Rep. by its general manager Hyderabad -Petitioner-

And

1. V. Stalin Others -Respondents

To,
1. V. Stalin S/o Not known
Christian, Business,
92-F bypass Road,
Dharmapuri Dt
Tamilanadu.

యీ పై నెంబరు 1వ రెస్పాండెంటుకు కోర్టువారు పుత్తర్వుల ప్రకారం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను అదే గ్రామంలో వుంటూ కాలయాపన చేయుచూ వున్నందున పై నెంబరు 1వ రెస్పాండెంటు తే 24.9.81 ది 11 గంటలకు కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న యెడల తెలియజేసుకోవలెను. అట్లు కానిచో 1వ రెస్పాండెంటు పరోక్షమున తీర్మానము జరుగునని యిందు మూలముగా తెలియపర్చటమైనది.

—టి. వి. సత్యనారాయణరెడ్డి
పిటిషనరు తరపు అడ్వకేటు

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

(లంక రోడ్డు - నెల్లూరు)

14-8-81 తేది జరిగిన బెనిఫిట్ స్కీము డ్రాలలో గెలుపొందిన వారి వివరము

గ్రూపునెం: 27, డ్రానెం 11 గెలుపొందినవారి నెం. 162. రేణు కర్నల్ గారు తిప్పాజావారివీధి నెల్లూరు

గ్రూపునెం: 28 డ్రా నెం 8 గెలుపొందినవారి నెం 20, సి. వసుంధరగారు కేంద్ర ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరుగారు, కనకమహల్, నెల్లూరు.

గ్రూపు నెం 29: డ్రా నెం 6 గెలుపొందినవారి నెం 77 సోమపూడి శారదాంబగారు, 20/555, మూలాపేట, నెల్లూరు

గ్రూపు నెం 30: డ్రా నెం 3. గెలుపొందినవారి నెం 88 ఎ. చంద్రావతిగారు, 22/52-ఎ ఎల్లను దయ్యగారి హాస్టల్, నెల్లూరు.

గమనిక:- పూర్తిగా చెల్లించి, గుర్తులు తీసుకొన్నవారి నెంబర్లను డ్రాకు చేర్చబడవు.

● 31 వ గ్రూపులో కొద్దిగ టిక్కెట్లు మాత్రమే మిగిలి ఉన్నవి

ప్రొద్దుటూరు సబ్‌జడ్జి కోర్టులో

S C No. 38/1981

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్రెజెంటెడ్ బై యిల్స్ బ్రాంచి మేనేజర్ ది స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా బద్వేలు .వాది

Vs.

1) ఆవుల లక్ష్మీనరసమ్మ 2) ఎూ. నాగవేణమ్మ 3) వాకా కొండమ్మ 4) వాకా రంగమ్మ 5) కొరతపాటి కేశవమ్మ అందరు సాకిన బద్వేలు -ప్రతివాదులు

పై నెంబరు దావాలో వాది బ్యాంకి వారికి ప్రతివాదులు అయిన మీరుచెల్లించవలసిన రు. 388.02 లకు దావా దాఖలు చేసి వుంటున్నారు. సదరు దావాలో 5వ ప్రతివాది కొరతపాటి కేశవమ్మ అయిన మీపు హాజరుగుటకు 17.9.81 తేదీకి వాయిదా యుంటున్నది. కనుక సదరు 17.9.81 తేది పగలు 11 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై 5వ ప్రతివాది అయిన మీరు ఏదైనా ఆక్షేపణలున్న యెడల తెల్పుకోవలెను. లేనంతట మీపరోక్షమున తీర్మానించబడును.

-యం. ఉదయకుమార్
వాది అడ్వకేటు, ప్రొద్దుటూరు

నెల్లూరు 1వ అ॥ డి॥ ము॥ కోర్టులో

E P No: 42 of 1976
in O S No 138 of 1963

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ -పిటిషనరు [డి హో]

నెల్లూరు సంతపేట ముస్లిం అంజుమన్ హిమాయత్ మిల్లత్ యొక్క సెక్రెటరీ యస్. ఎ. ఖద్దూస్ -రెస్పాండెంటు [జె. డి. ఉ]

ఈ నెంబరు డిక్రీ బాకీకిగాను రెస్పాండెంటు బాబూకు నెల్లూరు మునిసిపల్ నెం 11 వార్డు సంతపేటలోని డోర్ నెం. 337/5 F గల యిల్లును పై కోర్టువద్ద తేది 31-8-1981 పగలు 11 గంటల నుండి వేలం వేయబడును.

పిటిషనరు విలువ రూ. 2,000.00లు
అమీనా విలువ రూ 5,000.00లు

_టి. సుందరరామిరెడ్డి
పిటిషనరు అడ్వకేటు

మాటామంచి

(2 వేజి కొరవ)

మూడుసం వత్సరాలక్రితం నాకుమంచి ఆత్మబంధువుతో ఆత్మీయుడు డపించు మిత్రుడు అమెరికాలోని మేరీల్యాండ్ యూనివర్సిటీలో కెమిస్ట్రీలో డాక్టరేట్ పొంది, నాసా (NASA)లో పైలట్‌గా పనిచేస్తున్న రామకృష్ణను చూడగానే వరిమళానే వస్త్రాతో ఉపమించితే అతిశయోక్తి కాదు. చిన్న వ్యయి కొన్నవారలో హైడ్రోజన్ పరమాణువు పూర్తిచేసి ఆ దాని కక్ష్యలో కాలితో రాయిని గతిశక్తి ఇచ్చి, తర్వాత రసాయన శాస్త్రం లోని ఎన్నో రిడ్డిలు పొందడమే గాక ఇస్రోలో బంగారు పతకంతోనూ పాసయ్యాడు. తర్వాత అమెరికా మేరీల్యాండ్ యూనివర్సిటీలో ఆర్గానిక్ అస్ట్రోకెమిస్ట్రీ (Organic Analysis of the Antarctic Corboneceous Chondrites) అనే విషయంమీద పరిశోధన చేసి పిహెచ్ డి పొందారు. చాలా జటిలమైన విషయమిది. రసాయన విజ్ఞానంతో బాగా పరిచయం వున్నవారికి తప్ప మరి వేరుగా అంతుబట్టే విషయం కాదు. ప్రత్యేకత్వం పరిశీలన ప్రక్రియ పరిశీలనకు ఇంకా ఎవరూ ఎంచుకోని ఒక ప్రీబయోటిక్ మోలిక్యూల్స్ (Prebiotic molecules) గురించి ఆర్గానిక్ కోణంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. మొట్ట మొదటిసారిగా అంటార్కిటిక్ పాస్ లో దొరికిన మూడు కోణాల్లోను పరిశోధన చేసి, దానిని అధ్యయనం చేసి డాక్టరేట్ పొందారు రామకృష్ణ. ప్రొఫెసర్ పొన్నంపెరుమా ఇతనికి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు రామకృష్ణ పరిశోధన వ్యాసంగాన్ని పరిశీలించారు. ఇద్దరూ కలసి మిథిల్ ఆల్డాంలిక్ రీఐవల్ మీటింగ్ లో పరిశోధనలో ఈ విషయంమీద ఎన్నో వివరాలు వివరించారు.

రామకృష్ణకు ఈ భూగర్భ రసాయన శాస్త్రంమీద పరిశోధన చేయడానికి కారణం అతని తండ్రిగారే. కృష్ణమూర్తిగారు 1978 లో అంగారక గ్రహంమీద పరిశోధన జరిపారు. అంగారక గ్రహానికి పంపించిన ఒక కెమికల్‌మాడ్యూల్ కూడా తయారుచేశారు. దాంతో 'నాసా' దృష్టి అతనిమీద పడింది. అక్కడి అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు అతనిని పరిశోధనలు చేయమని ఆహ్వానించాయి. అప్పటికే శాస్త్రపరిశోధనలో ప్రత్యేక ఆసక్తి, అభిరుచి వున్న రామకృష్ణకు ఈ అంగారక పరిశోధన మరింత ఉత్తేజాన్నిచ్చింది. దాంతో తండ్రి ఆనందాల్లో పరిశోధనకు వ్రతమిం దారు. పరిశోధన నిరంతర పరిశోధన తర్వాత డాక్టరేట్ పొందడమేగాక, ఆ 'నాసా'లోనే సైంటిస్టుగా గుర్తింపు పొందగల్గడమూకాదు: అంతేకాదు: ఇటీవల జరిగిన ఒకానొక శాస్త్రపరిశోధనా పత్రాన్ని తండ్రి తనయులిద్దరూ వేర్వేరు అంశాలమీద పరిశోధనావ్యాసాలు చదివి దేశీ శాస్త్రవేత్తల తలమానికమయ్యారు.

అందుకే అన్నారు. పుత్రోత్సాహం తండ్రికి పుత్రుడు జన్మించినప్పుడుకాదు: ఆయన పుత్రుని కనుగొని పొగిడినప్పుడే తండ్రికి పుత్రోత్సాహం-అని:

o o o

మహమ్మద్ ఖాదర్ వలీ-మాసాహెబ్ నిజంగా వరితుడే! ఐదేళ్ళక్రితం 'పెద్దగుంటి వ్యక్తి'గా వరిచయంచేశాము. అప్పట్లో ఆయన రిక్షాలో ఇండియన్ పోస్టల్ అసిస్టెంట్‌లా ఇటూ అటూ తిరుగుతూ వుండేవాడు. ఇప్పుడు మరో మెట్టు పైకి వెళ్ళి, పోస్టల్ సర్వీసులో వ్యాపార వ్యవహారాల సంబంధించిన వ్యాజ్యాలపై ఒక అథారిటీగా ఎదిగారు. ఈ వరస్సులో పార్లమెంటులో ఆయన ఇచ్చిన